క్లుప్తంగా

ఓటుహక్కును సద్వినియోగం చేసుకోండి



అవగాహన కల్పిస్తున్న టీఏ లక్ష్మారెడ్డి

కొందుర్గు: ప్రతి ఒక్కరూ ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలని ఉపాధి హామీ టెక్నికల్ అసిస్టెంట్ లక్ష్మారెడ్డి సూచించారు. బుధవారం చౌదరిగూడ మండల కేంద్రంలో ఆయన ఓటు హక్కు ప్రాధాన్యతపై కూలీలకు అవగాహన కల్పించారు. ఎలాంటి ప్రలోభాలకు లొంగకుండా స్వేచ్ఛాయుత వాతావరణంలో ఓటుహక్కును వినియోగించుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఫీల్డ్ అసిస్టెంట్ ఉమ, కూలీలు పాల్గొన్నారు.

కార్మికులందరూ కలిసి పనిచేయాలి

మొయినాబాద్‌రూరల్: భవన నిర్మాణ కార్మికులు ఐకమత్యంగా ఉండి ఆర్థికంగా అభివృద్ధి చెందాలని సెంట్రింగ్ యూనియన్ అసోసియేషన్ మండల అధ్యక్షుడు బొర్రా శంకర్, ప్రధాన కార్యదర్శి రవిసాగర్‌లు పేర్కొన్నారు. బుధవారం మండల పరిధిలోని వీరన్నపేట్ సమీపంలోని ఓ వ్యవసాయ క్షేత్రంలో సెంట్రింగ్ యూనియన్ అసోసియేషన్ భవన నిర్మాణ కార్మిక సంఘం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా శంకర్ మాట్లాడుతూ.. మండల పరిధిలోని అన్ని గ్రామాల్లో పనిచేస్తున్న సెంట్రింగ్, భవన నిర్మాణ కార్మికులు ఎలాంటి సమస్యలకు లోనుకాకూడదని తెలిపారు. సెంట్రింగ్ యూనియన్‌లో ఉన్న సభ్యులందరూ ఎలాంటి సమస్యలు ఉన్నా సంఘం దృష్టికి తీసుకురావాలన్నారు. సంఘంలో సభ్యత్వం తీసుకున్న వారందరికి ఐడీ కార్డులు పంపిణీ చేస్తామని తెలిపారు. మనందరం యూనిటీగా ఉంటేనే ఆర్థికంగా అభివృద్ధి చెందుతామన్నారు. కార్యక్రమంలో గౌరవ అధ్యక్షుడు దర్శన్‌సాగర్, కోశాధికారి మౌనకర్‌సాగర్, బాలుసాగర్, ఉపాధ్యక్షులు రామిరెడ్డి, బాబుసాగర్, లక్ష్మినారాయణ, సతీశ్‌సాగర్, పరమేశ్, మల్లేశ్‌సాగర్, యాదయ్య, అంజయ్యసాగర్, నర్సింగ్‌సాగర్, శ్రీధర్, ఆశోక్, ఆనంద్, నవీన్, ప్రభుసాగర్, అశోక్, మౌలానా, సాయిరాం, రాజు, ఆసప్ప, యాదయ్య, కాంతు, ఖాదర్ తదితరులు పాల్గొన్నారు.

రైతులను ఆదుకుంటాం
ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్



మామిడితోటను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే

షాద్‌నగర్: అకాలంగా కురిసిన భారీ వర్షానికి పంటలు దెబ్బతిన్న రైతులను కాంగ్రెస్ ప్రభుత్వం ఆదుకుంటుందని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. బుధవారం మండల పరిధిలోని కమ్మదనం గ్రామంలో దెబ్బతిన్న మామిడి తోటలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వరిపంట, మామిడి తోటల రైతులు అధికంగా నష్టపోయారన్నారు. పంటలు నష్టపోయిన రైతుల వివరాలు పూర్తిస్థాయిలో సేకరిస్తున్నామని, రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని సూచించారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతు ప్రభుత్వం, అన్నదాతలకు తాము ఎల్లప్పుడూ అండగా నిలుస్తామన్నారు. కార్యక్రమంలో నాయకులు శ్రీకాంత్‌రెడ్డి, ముబారక్, రాయికల్ శ్రీను తదితరులు పాల్గొన్నారు.

కాసానిని గెలిపించి సత్తా చాటుకుందాం



మల్కాపూర్‌లో ప్రచారం నిర్వహిస్తున్న నాయకులు

చేవెళ్ల: ఎన్నికల్లో బీఆర్‌ఎస్ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్‌ను గెలిపించుకొని చేవెళ్ల గడ్డపై సత్తా చాటుదామని నాయకులు డీసీఎంఎస్ చైర్మన్ పి.కృష్ణారెడ్డి, సర్పంచ్‌ల సంఘం మండల మాజీ అధ్యక్షుడు శేరి శివారెడ్డి, మండల అధ్యక్షుడు ప్రభాకర్‌లు అన్నారు. మండలంలోని మల్కాపూర్, అంతారం, హస్తేపూర్ గ్రామాల్లో బుధవారం వారు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ ప్రజలకు మాయమాటలు చెప్పి మోసం చేసి అధికారంలోకి వచ్చిందని విమర్శించారు. అదేవిధంగా బీజేపీ కూడా రాష్ట్రానికి చేసింది ఏమి లేదన్నారు. కాసానిని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు, జాఫర్, వెంకటేశ్, అంజయ్యగౌడ్, ఎం.బాల్‌రాజ్, వెంకటేశ్‌ముదిరాజ్, శ్రీధర్‌రెడ్డి, రాములు, నర్సింలు, రాంప్రసాద్ ఉన్నారు.

వర్షం.. మిగిల్చిన నష్టం

- మార్కెట్‌యార్డుల్లో తడిసిన ధాన్యం
- ఈదురుగాలులకు నేలరాలిన మామిడికాయలు
- పలుచోట్ల విరిగిన చెట్లు, విద్యుత్ స్తంభాలు
- ఆదుకోవాలని రైతుల డిమాండ్



షాద్‌నగర్ మార్కెట్‌యార్డులో వర్షం నీటిలో ధాన్యం బస్తాలు

షాద్‌నగర్: రెక్కలు ముక్కలు చేసుకొని రైతులు ఆరుగాలం కష్టపడ్డారు.. వడ్డీలకు అప్పులు తెచ్చి పంటలు సాగు చేశారు. పండించిన వరి ధాన్యాన్ని అమ్ముకునేందుకు మార్కెట్‌కు తీసుకొస్తే అకాలంగా కురిసిన వర్షం రైతుల ఆశలపై నీళ్లు చల్లింది. దీంతో రైతులు దిక్కుతోచని స్థితిలో పడ్డారు. షాద్‌నగర్ మార్కెట్‌యార్డులో అమ్ముకునేందుకు తీసుకొచ్చిన సుమారు 20వేల బస్తాల ధాన్యం వర్షానికి తడిసిపోయింది.

మార్కెట్‌కు భారీగా వరిధాన్యం

షాద్‌నగర్ నియోజకవర్గానికి చెందిన రైతులే కాకుండా షాబాద్, నవాబ్‌పేట్, బాలానగర్, తదితర మండలాలకు చెందిన రైతులు పెద్ద ఎత్తున వరి ధాన్యాన్ని అమ్ముకునేందుకు మార్కెట్‌కు తీసుకొచ్చారు. దీంతో మార్కెట్ ఆవరణలో ఎక్కడ చూసిన ధాన్యం రాశులే కనిపిస్తున్నాయి. సుమారు 30వేలకు పైగా ధాన్యం బస్తాలతో పాటుగా ధాన్యం రాశులు మార్కెట్‌లో ఉన్నాయి.

రైతుల ఆశలపై నీళ్లు

ఈదులగాలులతో మంగళవారం సాయంత్రం భారీవర్షం రావడంతో మార్కెట్‌లో ఉన్న రైతులు ఒక్కసారిగా ఆందోళనకు గురయ్యారు. ధాన్యం కుప్పలు, బస్తాలపై కప్పేందుకు టార్పాలిన్లు లేకపోవడంతో ఇబ్బందులు పడ్డారు. చాలామంది రైతులు ధాన్యం తడిసిపోయికుండా కాపాడుకునేందుకు ప్రయత్నించారు. అయినా భారీ వర్షం రావడంతో ధాన్యం తడిసిపోయింది



నీటిలో ఉన్న ధాన్యాన్ని చాటతో తీస్తున్న మహిళా రైతు

ప్రభుత్వం ఆదుకోవాలి



తమకున్న సుమారు ఐదెకరాల్లో వరిసాగు చేశాం. మూడు ట్రాక్టర్ల ధాన్యాన్ని మార్కెట్‌కు అమ్మేందుకు తీసుకొచ్చాం. వర్షం కారణంగా ధాన్యం పూర్తిగా తడిసి పోయింది. ప్రభుత్వం తడిసిన ధాన్యాన్ని కొనుగోలు చేయాలి

– భారతమ్మ, విఠ్యాల, షాద్‌నగర్

టార్పాలిన్లు ఇవ్వలేదు



మార్కెట్‌కు 42 బస్తాల ధాన్యాన్ని అమ్మేందుకు తీసుకొచ్చాం. అయితే వర్షం కురుస్తుండటంతో మార్కెట్‌లో ఉన్న సిబ్బందిని టార్పాలిన్లు అడిగినా ఇవ్వలేదు. దీంతో ధాన్యం బస్తాలు పూర్తిగా తడిసిపోయాయి.

– మామిడి భీమయ్య, ఎల్గొండగూడ, షాబాద్

గాలివాన హైరానా



కొందుర్గు: పర్వతాపూర్‌లో మామిడికాయలను కుప్పగా వేస్తున్న రైతు

చేవెళ్ల: మండలంలో గాలివానతో దాదాపు 24 గంటల పాటు కరెంట్ సరఫరా నిలిచిపోయి ప్రజలు నానా అవస్థలు పడ్డారు. అనేక చోట్ల చెట్లు విరిగిపడ్డాయి. మండలంలో దాదాపు 30కిపైగా కరెంట్ స్తంభాలు విరిగిపోయాయి. 4 ట్రాన్స్‌ఫర్మర్లు కాలిపోయాయి. మామిడితోటల్లో కాయలు పూర్తిగా నేలరాలాయి. దీంతో మంగళవారం సాయంత్రం నిలిచిపోయిన విద్యుత్ బుధవారం రాత్రి వరకు పునరుద్ధరణ కాలేకపోయింది. మండల కేంద్రంలోని ప్రభుత్వ కార్యాలయాల్లో సైతం పనులు చేయలేకపోయారు. లోక్‌సభ ఎన్నికల నేపథ్యంలో పోస్టల్ ఓటింగ్‌కు సైతం ఇబ్బందులు ఏర్పడ్డాయి. విద్యుత్ అధికారులు రోజంతా నిరంతరం శ్రమించి దాదాపు విద్యుత్ సమస్యలను పరిష్కరించారు.



చేవెళ్లలో గాలివానకు కాలిపోయిన విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్‌ను తొలగిస్తున్న సిబ్బంది

నేలరాలిన మామిడి

షాబాద్: మండల పరిధిలోని కుమ్మరిగూడ గ్రామంలో రైతులు కుమార్‌యాదవ్, రమేశ్‌యాదవ్‌ల మామిడి తోటలో చాలా వరకు కాయలు రాలిపోయాయి. చందనవెల్లిలో రైతులు రోడ్డుపై ఉన్న వరి ధాన్యం వర్షానికి పూర్తిగా తడిసిపోయింది.

కొందుర్గు: మండంలోని రామచంద్రాపూర్, ముట్పూర్, పర్వతాపూర్, శ్రీరంగాపూర్, జిల్లేడ్ చౌదరిగూడ మండలంలోని గాలిగూడ, పెద్దఎల్కిచర్ల, చేగిరెడ్డి ఘనాపూర్, జాకారం గ్రామాల్లో మామిడికాయలు నేలరాలాయి. వరినేల కొరిగింది. ఇండ్లు పాక్షికంగా దెబ్బతిన్నాయి. రాత్రంతా విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడింది.

మొయినాబాద్: సురంగల్‌లో సుమారు 12 ఎకరాల్లో ఉన్న మామిడితోటలో కాయలన్నీ నేలరాలాయి. అదే విధంగా ఎనికేపల్లిలో 5 ఎకరాల్లో కాయలు రాలాయి. బుధవారం వ్యవసాయాధికారి రాగమ్మ పంట నష్టం వివరాలను సేకరించారు.

షాద్‌నగర్: ఫరూఖ్‌నగర్ మండల పరిధిలోని మొగిలిగిద్ద, నాగులపల్లి గ్రామాల్లో దెబ్బతిన్న మామిడితోటలను, వరి పంటలను వ్యవసాయాధికారి నిషాంత్‌కుమార్, ఉద్యానవన శాఖ అధికారిణి ఉషారాణిలు పరిశీలించారు. ఈ నివేదికను ఉన్నతాధికారులకు పంపించినట్లు తెలిపారు.

రంజిత్‌రెడ్డి రాజకీయ అజ్ఞాని

బీజేపీ మాజీ ఎమ్మెల్యే కేఎస్.రత్నం

చేవెళ్ల: రంజిత్‌రెడ్డి రాజకీయ అజ్ఞాని అని అతనికి డబ్బులు సంపాదించడం తెలుసు కానీ రాజకీయ పరిజ్ఞానం తెలియదని సిగ్గుమాలిన రాజకీయం చేస్తున్నాడని బీజేపీ నాయకుడు మాజీ ఎమ్మెల్యే కేఎస్.రత్నం అన్నారు. చేవెళ్లలో బుధవారం నాయకులతో కలిసి ఆయన విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రంజిత్‌రెడ్డికి స్కామ్‌లు చేసి డబ్బులు సంపాదించటం తప్పా రాజకీయం తెలియదని విమర్శించారు. ఐదేళ్లు ఎంపీగా ఆయన ప్రజాపాలనలో విఫలమయ్యాడన్నారు. ఓటమి భయంతోనే బీఆర్‌ఎస్ నాయకులు, ప్రజాప్రతినిధులను డబ్బులు పెట్టి రంజిత్‌రెడ్డి కొంటున్నాడన్నారు. కానీ ఓటర్లంతా బీజేపీ నరేంద్రమోదీ వైపు ఉన్నారని తెలిపారు. చేవెళ్ల గడ్డపై కొండా విశ్వేశ్వర్‌రెడ్డి గెలుపు ఖాయమన్నారు. చేవెళ్లలో నేడు గురువారం బీజేపీ అభ్యర్థి కొండా విశ్వేశ్వర్‌రెడ్డి రోడ్‌షో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన అన్నారు. బూత్ స్థాయి కార్యకర్తలు, నాయకులు, ప్రజలు, అభిమానులు పెద్ద సంఖ్యలో హాజరుకావాలని కోరారు. సమావేశంలో మండల అధ్యక్షుడు పాండు రంగారెడ్డి, జిల్లా కార్యదర్శి జి.వెంకట్‌రెడ్డి, అత్తెల్లి అనంత్‌రెడ్డి, రమణారెడ్డి, నాయకులు వైభవ్‌రెడ్డి, దేవుని శర్వలింగం, సామ మానిక్యరెడ్డి, వెంకట్‌రెడ్డి, సత్తయ్య తదితరులు ఉన్నారు.



పార్టీలో చేరుతున్న వారికి కండువాలు కప్పి ఆహ్వానిస్తున్న రత్నం, తదితరులు

బీజేపీలో చేరికలు

షాబాద్ మండలంలోని దామరల్లపల్లి, నాందార్‌ఖాన్‌పేట్, చేవెళ్ల మండలంలోని దేవరంపల్లి గ్రామాలకు చెందిన పలు పార్టీల నాయకులు, కార్యకర్తలు మాజీ ఎమ్మెల్యే కెస్.రత్నం సమక్షంలో చేవెళ్ల ఎంపీపీ ఎం.విజయలక్ష్మి, పాండు రంగారెడ్డి, అనంత్‌రెడ్డి, వెంకట్‌రెడ్డిల ఆధ్వర్యంలో బీజేపీలో చేరారు. ఈ సందర్భంగా వారికి పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించారు.

మోదీతోనే సుస్థిరపాలన
బీజేపీ ఎంపీ అభ్యర్థి డీకే అరుణ



మాట్లాడుతున్న డీకే అరుణ

నందిగామ: బీజేపీతోనే దేశంలో సుస్థిర పాలన సాధ్యమవుతుందని వచ్చే ఎన్నికల్లో బీజేపీకి ఓటు వేసి గెలిపించాలని ఆ పార్టీ మహబూబ్‌నగర్ ఎంపీ అభ్యర్థి డీకే అరుణ అన్నారు. మండల కేంద్రమైన నందిగామలో బుధవారం సాయంత్రం ఎన్నికల ప్రచారం కార్నర్ మీటింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా డీకే అరుణ మాట్లాడుతూ.. దేశం అభివృద్ధి చెందాలంటే నరేంద్ర మోదీతోనే సాధ్యమవుతుందని తెలిపారు. అదే విధంగా ఉమ్మడి మహబూబ్‌నగర్ ఎంపీ స్థానాలలో బీజేపీని గెలిపించి జిల్లా అభివృద్ధికి కృషి చేయాలని ఆమె విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో నాయకులు అందె బాబయ్య, దేపల్లి అశోక్‌గౌడ్, శ్రీనివాస్‌రెడ్డి, చెన్నయ్య, ప్రవీణ్‌గౌడ్, మహేందర్‌రెడ్డి, అరవింద్, అశోక్, లక్ష్మణ్, సురేందర్, నర్సింహా, కార్యకర్తలు పాల్గొన్నారు.

చెరువులా చిలుకూరు బాలాజీకి వెళ్లే రహదారి
ఇబ్బందిపడ్డ భక్తులు, ప్రయాణికులు



చెరువును తలపిస్తున్న రహదారి

మొయినాబాద్‌రూరల్: మండల పరిధిలోని హిమాయత్‌నగర్ గ్రామం చిలుకూరు బాలాజీకి వెళ్లే రహదారి వర్షం నీటితో చెరువులా తలపించింది. మంగళవారం కురిసిన వర్షానికి గ్రామంలోని అండర్ డ్రైనేజీ మురుగు కాల్వ ఉప్పొంగడంతో రోడ్డంతా వర్షం నీరు, మురుగు నీరు చేరి చెరువులా తయారైంది. దీంతో చిలుకూరు బాలాజీకి వెళ్లే భక్తులు, గ్రామస్తులు, ఇతర ప్రాంతాలకు వెళ్లే వాహనాదారులు ఈ నీటిలో అనేక ఇబ్బందులు పడ్డారు. మధ్యాహ్నం అయినా అధికారులు పట్టించుకున్న పాపాన పోలేదని గ్రామస్తులు పేర్కొంటున్నారు.

మతోన్మాద బీజేపీకి బుద్ధి చెప్పాలి

మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్‌రెడ్డి



షాద్‌నగర్‌లో ప్రచారం నిర్వహిస్తున్న ప్రతాప్‌రెడ్డి, నాయకులు

షాద్‌నగర్: మతోన్మాద బీజేపీకి లోక్‌సభ ఎన్నికల్లో తగిన బుద్ధి చెప్పాలని, కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తేనే దేశం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతుందని మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్‌రెడ్డి అన్నారు. బుధవారం మున్సిపాలిటీ పరిధిలోని 22, 23, 24, 25 వార్డుల్లో పార్టీ పట్టణ అధ్యక్షుడు కొంకళ్ళ చెన్నయ్య ఆధ్వర్యంలో ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ప్రతాప్‌రెడ్డి హాజరై మాట్లాడుతూ.. మతాల పేరుతో ప్రజలను తప్పు దోవ పట్టిస్తున్న బీజేపీకి ఓటుతో తగిన బుద్ధి చెప్పాలన్నారు.అదేవిధంగా రాష్ట్రంలో బీఆర్‌ఎస్ పార్టీ పని పూర్తి అయిపోయిందన్నారు. మహబూబ్‌నగర్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి వంశీచందర్‌రెడ్డిని గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో మున్సిపల్ మాజీ చైర్మన్ అగ్గనూరు విశ్వం, సర్వర్‌పాషా, బస్వం, యాదగిరి యాదవ్, కట్టా వెంకటేశ్, వన్నాడ వెంకటేశ్, రఘురెడ్డి, మురళీమోహన్, ఖదీర్, అగ్గనూరు నందు, రాజేశ్‌గౌడ్, సతీశ్, లక్ష్మణ్, ప్రదీప్ తదితరులు పాల్గొన్నారు.

వంశీచందర్‌రెడ్డి గెలుపు కోసం ప్రత్యేక పూజలు

షాద్‌నగర్‌రూరల్: మహబూబ్‌నగర్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి వంశీచంద్‌రెడ్డి విజయం సాధించాలని కోరుతూ బుధవారం కర్ణాటక రాష్ట్రంలోని దేవసుగూరేశ్వరస్వామి దేవాలయంలో కాంగ్రెస్ నాయకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. వంశీచంద్‌రెడ్డి గెలుపుకోసం వీరభద్రుడికి ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ గెలుపుతో ఎంతోమంది నిరుపేదలకు అభివృద్ధి, సంక్షేమ పథకాలు అందుతాయని వారు పేర్కొన్నారు. రాష్ట్ర అభివృద్ధి కోసం సీఎం రేవంత్‌రెడ్డి నిరంతరం కృషి చేస్తున్నారన్నారు. కార్యక్రమంలో శ్రీకాంత్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, విజయ్‌రెడ్డి, రవీందర్, భాస్కర్, గోపాల్‌రెడ్డి, యాదగిరిగౌడ్ పాల్గొన్నారు.

బీజేపీతోనే దేశాభివృద్ధి సాధ్యం

ఎంపీ అభ్యర్థి కొండా విశ్వేశ్వర్‌రెడ్డి సతీమణి సంగీతారెడ్డి

మొయినాబాద్: బీజేపీతోనే దేశం అభివృద్ధి చెందుతుందని చేవెళ్ల ఎంపీ అభ్యర్థి కొండా విశ్వేశ్వరరెడ్డి సతీమణి సంగీతారెడ్డి అన్నారు. మండల పరిధిలోని చిలుకూరులో బుధవారం ఆమె తన భర్త విశ్వేశ్వరరెడ్డి కోసం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. 13న జరిగే ఎన్నికల్లో బీజేపీ కమలం పువ్వు గుర్తుకు ఓటు వేసి విశ్వేశ్వరరెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలన్నారు. అంతకుముందు ఆమె చిలుకూరు బాలాజీ దేవాలయంలో తన భర్త గెలుపు కోసం ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు మధుసూదన్‌రెడ్డి, మాజీ అధ్యక్షుడు గున్నాల గోపాల్‌రెడ్డి, పీఏసీఎస్ వైస్ చైర్మన్ మహేందర్, మాజీ ఎంపీటీసీ సహదేవ్, నాయకులు శ్రీరాములు, ప్రభాకర్‌రెడ్డి, మల్లారెడ్డి, రాజమల్లేశ్, మాధవరెడ్డి, రవీందర్‌రెడ్డి, సురేంద్ర, మహేందర్, వెంకటేశ్, శ్రీకాంత్, చంద్రశేఖర్‌రెడ్డి, శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.



చిలుకూరులో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న సంగీతారెడ్డి, బీజేపీ నాయకులు

కార్యకర్తలు సమష్టిగా కృషి చేయాలి

షాబాద్: పార్టీ కార్యకర్తలు సమష్టిగా బీజేపీ విజయానికి కృషి చేయాలని బీజేవైఎం స్వచ్ఛ భారత్ సెల్ రాష్ట్ర కన్వీనర్ రాము పేర్కొన్నారు. బుధవారం మండల కేంద్రంలో ఎంపీ అభ్యర్థి కొండా విశ్వేశ్వర్‌రెడ్డికి మద్దతుగా ఇంటింటి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో మహేందర్, రవీందర్, నరేశ్, రాజేశ్, వినయ్, రాజు, నరేశ్, సాయి తదితరులు ఉన్నారు.

చేవెళ్లలో కాంగ్రెస్ విజయం ఖాయం



మాట్లాడుతున్న భీంభరత్, రవీందర్‌రెడ్డి

నియోజకవర్గ ఇన్‌చార్జి పామెన భీంభరత్

షాబాద్: చేవెళ్ల గడ్డపై కాంగ్రెస్ జెండా ఎగురడం ఖాయమని ఆ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి పామెన భీంభరత్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ నెంటూరి రవీందర్‌రెడ్డి పేర్కొన్నారు. బుధవారం మండల పరిధిలోని నాగర్‌గూడలో కాంగ్రెస్ కార్యకర్తలతో వారు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. బీజేపీ, బీఆర్‌ఎస్ పార్టీలు ప్రజలను మోసం చేశాయని విమర్శించారు. లోక్‌సభ ఎన్నికల్లో ప్రతీ కార్యకర్త సైనికుడిలా పనిచేసి చేవెళ్ల కాంగ్రెస్ అభ్యర్థి గడ్డం రంజిత్‌రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలించాలన్నారు. కాంగ్రెస్‌తోనే దేశ భవిష్యత్ బాగుంటుందని, పార్టీ ఇచ్చిన హామీలను నెరవేరుస్తుందని గుర్తు చేశారు. ఇంటింటికీ తిరిగి కాంగ్రెస్ ఆరు హామీలను ప్రజలకు వివరించాలన్నారు. కార్యక్రమలో టీపీసీసీ ప్రధాన కార్యదర్శి మధుసూదన్‌రెడ్డి, సురేందర్‌రెడ్డి, రాంరెడ్డి, మండల అధ్యక్షుడు చంద్రశేఖర్, వర్కింగ్ ప్రెసిడెంట్లు చెన్నయ్య, నర్సింహులు, సహకార సంఘం వైస్ చైర్మన్ మల్లేశ్, మండల మహిళా అధ్యక్షురాలు అశ్విణి, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

బీఆర్‌ఎస్‌తోనే అన్ని వర్గాలకు న్యాయం

అభ్యర్థి శ్రీనివాస్‌రెడ్డికి మద్దతుగా ప్రచారం

కేశంపేట: బీఆర్‌ఎస్‌తోనే సబ్బండ వర్గాలకు న్యాయం జరుగుతుందని షాద్‌నగర్ మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ వర్కాల లక్ష్మీనారాయణగౌడ్ అన్నారు. మండల పరిధిలోని లింగంధన గ్రామంలో మహబూబ్‌నగర్ బీఆర్‌ఎస్ ఎంపీ అభ్యర్థి మన్నె శ్రీనివాస్‌రెడ్డికి మద్దతుగా నాయకులు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ మోసపూరిత హామీలతో అధికారంలోకి వచ్చిందని విమర్శించారు. కాంగ్రెస్ మోసాలను ప్రజలు గుర్తించారని, లోక్‌సభ ఎన్నికల్లో బీఆర్‌ఎస్‌నే గెలిపించేందుకు సిద్ధంగా ఉన్నారన్నారు. కార్యక్రమంలో గుబ్బ సుదర్శన్ గుప్తా తదితరులు పాల్గొన్నారు.

బీఆర్‌ఎస్‌కు పట్టం కట్టండి

నందిగామ: బీఆర్‌ఎస్ అభ్యర్థి మన్నె శ్రీనివాస్‌రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని జెడ్పీ వైస్‌చైర్మన్ ఈట గణేశ్ అన్నారు. మండల పరిధిలోని జంగోనిగూడ, అంతిరెడ్డిగూడలలో బుధవారం అయన ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలో ఇంటింటి ప్రచారం నిర్వహించి కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న మోసపూరిత హామీలను వివరించారు. వచ్చే ఎన్నికలలో కాంగ్రెస్ ప్రభుత్వానికి తగిన బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ రాంరెడ్డి, మాజీ ఉపసర్పంచ్ కుమార్‌గౌడ్, పీఏసీఎస్ వైస్ చైర్మన్ రజినికాంత్, డైరెక్టర్లు సురేష్, రాంబాబు, నాయకులు విక్రం శర్మ, తుమ్మల జగన్, కొమ్ము వెంకటయ్య, గడ్డల యాదగిరి, బాల్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



కేశంపేట: లింగంధనలో ప్రచారం నిర్వహిస్తున్న నాయకులు

అభివృద్ధిని విస్మరించిన బీఆర్‌ఎస్



అమ్డాపూర్‌లో మాట్లాడుతున్న సీతారెడ్డి, తదితరులు



దేవునిఎర్రవల్లిలో మాట్లాడుతున్న నాయకులు

మొయినాబాద్‌రూరల్: బీఆర్‌ఎస్ పార్టీ పదేళ్లలో ప్రజలకు చేసిందేమి లేదని, రాష్ట్రాభివృద్ధిని విస్మరించి మోసం చేసిందని సర్పంచ్‌ల సంఘం మాజీ జిల్లా కార్యదర్శి బుర్గు రవళిగోపికృష్ణారెడ్డి, ఎంపీ అభ్యర్థి రంజిత్‌రెడ్డి సతీమణి సీతారెడ్డిలు అన్నారు. బుధవారం మండల పరిధిలోని అమ్డాపూర్ గ్రామంలో జోరుగా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు, కార్యకర్తలు, మహిళలతో కలిసి ఇంటింటి ప్రచారంతో పాటు రోడ్ షో నిర్వహించారు. ఈ సందర్భంగా చౌరస్తాలోని గాంధీ విగ్రహం ఎదుట వారు మాట్లాడుతూ.. ప్రజలు బీఆర్‌ఎస్ పార్టీ పదేళ్ల పాలనకు ఛీకొట్టి కాంగ్రెస్ పార్టీని గెలిపించుకున్నారన్నారు. ఎన్నికలు ముగియగానే రాష్ట్రంలో ఆరు గ్యారంటీల అమలవుతాయన్నారు. అదే విధంగా దేశంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావాలంటే గడ్డం రంజిత్‌రెడ్డిని చేవెళ్ల ఎంపీగా గెలిపించుకుందామని పేర్కొన్నారు. నాయకులు, యువకులు, మహిళలు సమష్టిగా ఇంటింటి ప్రచారంతో పాటు రోడ్‌షోలు నిర్వహించాలన్నారు. కార్యక్రమంలో నాయకులు జ్యోతి, మాజీ ఎంపీటీసీ బాత్కు అంతయ్య, మంగలి అంతయ్య, మధ్యపాగ శ్రీనివాస్, సురేశ్, బుర్ర సురేష్, నాయకులు, మహిళలు పాల్గొన్నారు.

గెలుపే లక్ష్యంగా పనిచేయాలి

కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి రంజిత్‌రెడ్డికి మద్దతుగా ప్రచారం

షాబాద్: కాంగ్రెస్ పార్టీ గెలుపే లక్ష్యంగా కార్యకర్తలు పనిచేయాలని పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ పామెన నర్సింహులు పేర్కొన్నారు. బుధవారం మండల పరిధిలోని పోతుగల్, పోతుగల్ తండాలో ఇంటింటి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. చేవెళ్ల కాంగ్రెస్ అభ్యర్థి రంజిత్‌రెడ్డి గెలుపుకోసం ప్రతీ కార్యకర్త నిరంతరం కృషి చేయాలని కోరారు. ఆగమైన తెలంగాణ రాష్ట్రాన్ని సీఎం రేవంత్‌రెడ్డి గాడిలో పెడుతున్నారని, ప్రజలకు ఇచ్చిన హామీలను కచ్చితంగా అమలు చేస్తుందన్నారు. కార్యక్రమంలో నాయకులు తదితరులున్నారు.

రంజిత్‌రెడ్డి గెలుపును ఎవరు ఆపలేరు

చేవెళ్ల: కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి రంజిత్‌రెడ్డి గెలుపును ఎవరు ఆపలేరని లోక్‌సభ ఎన్నికల అసెంబ్లీ ఇన్‌చార్జి చింపుల సత్యనారాయణరెడ్డి, జెడ్పీటీసీ ఎం.మాలతి, నాయకులు వెంకట్‌రెడ్డి, ప్రతాప్‌రెడ్డి, ఆగిరెడ్డిలు అన్నారు. మండలంలోని దేవునిఎర్రవల్లి, ధర్మసాగర్ గ్రామాల్లో బుధవారం నాయకులు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ప్రజాసేవ చేసే గుణం ఉన్న రంజిత్‌రెడ్డిని గెలిపించుకోవాలని చెప్పారు. కార్యక్రమంలో నాయకులు శైలజ, సరిత, సమత, టేకుపల్లి శ్రీను, వీరేందర్‌రెడ్డి, రామస్వామి, కృష్ణారెడ్డి, శ్రీనివాస్‌గౌడ్, సాయిరెడ్డి, నరేందర్, భీమయ్య, రాములు, పాండు, అశోక్, వెంకట్‌రెడ్డి, తదితరులు ఉన్నారు.